నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 14 డిసెంబర్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08






## వైభవంగా ఈశ్వరదేవి 236

# ఆరాధన మహోత్సవాలు

### సాంస్కృత కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు

బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మనవరాలు ఈశ్వరి దేవి సజీవ సమాధి వహించిన పవిత్ర దినం కావడంతో శనివారం మఠంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో ప్రారంభమైన ఈ వేడుకలు గ్రామోత్సవాలు ఊయల సేవలు వంటి కార్యక్రమాలతో పాటు మహిళలు కోలాటం వంటి సాంస్క ృతిక కార్యక్రమాల్లో మునిగిపోయారు పలువురు ప్రముఖులు ఈశ్వరి దేవి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు రాత్రి విద్యుత్ దీపాలతో అలంకరించారు ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు సజీవ సమాధి పొందిన రోజు కావడంతో ..మిగతా 2పేజీలో

రాజకీయాలకు అతీతంగా హిందువులు..

# ఐక్యతగా మెలగాలి

### కన్నుల పండుగగా హిందూ సమ్మేళనం



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాజకీయాలకు అతీతంగా హిందూ బంధువులంతా కలిసి మెలిసి ఐక్యతగా మెలగాలని పిఠాధిపతులు తురియానంద స్వామి, స్వరూపనంద గిరి స్వామి, ఆర్ఎస్ఎస్ విభాగం ప్రచారక్ లక్ష్మణ్ జీలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మధురెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన హిందూ సమ్మేళనం కన్నుల పండుగగా జరిగింది. హిందూ సనాతన ధర్మాన్ని అనుసరించి, ఐక్యతను మేలుకొలపాలని ఆకాంక్షించారు. నేటి యువత మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారన్నారు. యువత పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉండాలని కోరారు. అలాగే ఆయా స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. అలాగే రాజకీయ ప్రముఖ పార్టీల ..మిగతా 2పేజీలో



యాదవవారిపల్లెలో ప్రభుత్వ పాఠశాలలో

# మధ్యాహ్నం భోజనంలో ఫుడ్ పాయిజన్

**9మంది చిన్నారులకు అస్వస్థత**

**పులివెందుల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలింపు**

**పరామర్శించిన పలువురు నాయకులు**

తొండూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని యాదవారి పల్లి గ్రామానికి చెందిన 9మంది చిన్నారులు మధ్యాహ్నం భోజనంలో ఫుడ్ పాయిజన్ వికటించడంతో చిన్నారులు అస్వస్థతకు గురికావడంతో హుటాహుటిన తొండూరు మండలం,లింగాల మండలం చెందిన 108 చెందిన ..మిగతా 2పేజీలో

కనుల పండుగగా శ్రీదేవి భూదేవి సమేత

# శ్రీనివాసుని శోభా యాత్ర



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని శోభాయాత్ర శనివారం ప్రొద్దుటూరు పట్టణంలో అంగరంగ వైభవంగా గోవింద భక్త బ ృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో గోవింద భక్త బృందం ఆధ్వర్యంలో జరగనున్న శ్రీనివాస కళ్యాణ మహోత్సవం టిటిడి వేద పండితుల ఆధ్వర్యంలో జరగనున్న నేపథ్యంలో తిరుమలలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణం లో ఏర్పాటు చేసే స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రొద్దుటూరు ప్రజల కోసం టిటిడి వారు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి మున్సిపల్ హైస్కూల్ మైదానం వరకు శోభాయాత్రను గోవింద భక్త బృందం సభ్యులు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నారు. భజన బృందాలు, తప్పెట్లు, స్వామి వేషధారణలతో శోభాయాత్ర భక్తిమయంగా సాగింది. నాలుగు వృషభ రాజములు, నాలుగు అశ్వములు, భజన బృందాలు, మహిళల కోలాట న ృత్యాలతో శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. పాల్గొన్న ప్రజల గోవింద నామ స్మరణతో ఈ శోభాయాత్ర సాగింది.

రోడ్ల అభివృద్ధి, మరమ్మతుల కోసం

# 9.79 కోట్ల నిధులను మంజూరు

### బద్వేల్ టిడిపి ఇన్‌చార్జి రితీష్ రెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని 10 పంచాయతీ రోడ్ల అభివృద్ధి, మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 9.79 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది టిడిపి ఇన్‌చార్జి రితీష్ రెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయం నందు శనివారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాట ఇచ్చిన మేరకు గ్రామీణ ప్రాంతాల ప్రజలవారి కష్టాలను గుర్తించి గత వైసిపి ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ఇచ్చిన మాట మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. కడప జిల్లాలో బద్వేల్ నియోజకవర్గం ప్రజలు పార్టీకి వెనుదండుగ ఉంటారని గుర్తించి వారి కష్టాలు తీర్చేందుకే నారా చంద్రబాబు నాయుడు తక్షణమే నిధులు మంజూరు చేయడం వల్ల నియోజకవర్గం పరిధిలోని పంచాయతీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బద్వేల్ ప్రజల తరఫున టిడిపి ఇన్‌చార్జ్ రితీష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# కార్యకర్తలే పార్టీకి బలం

## జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కార్యకర్తలే పార్టీకి బలం అని వేంపల్లె మండల జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక 5వ ఎంపిటిసి పరిధిలో ఆయా విభాగాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ కమిటీల ప్రధాన లక్ష్యాలు, వీటి నిర్వహణ బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డితో కలిసి జడ్పీటీసీ మాట్లాడుతూ మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిల ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామ కమిటీల ద్వారా అన్ని విభాగాల్లో సభ్యులను నియమించి, పార్టీ క్రియాశీలక విధి విధానాలు తదితర అంశాలపై పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభివ ృద్ధితో పాటు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత రామచంద్రారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, మైనారిటీ కన్వీనర్ షేక్షావలి, వైస్ ఎంపీపీ బాబాషరీఫ్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్, నాయకులు బండ్ల షుకూర్, సురేంద్ర, రవి, గణేష్, కమతం రాజా, బాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరి దేవి 236వ ఆరాధన ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



మఠం వాసులతోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఆలయ ఈవో జగన్మోహన్ రెడ్డి మఠాధిపతి వీర శివకుమార్ స్వామి మఠంలోని పర్యవేక్షించారు. ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా భక్తులకు తెలియజేశారు.





# గ్రామ కమిటీల ద్వారానే - కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండగడదాం



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, మాట్లాడుతూ బోనాల గ్రామంలో శనివారం గ్రామ కమిటీ కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన అన్నారు.మన ప్రియతమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అరాచకాలను అరికట్టాలంటే మళ్లీ మన వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన ముఖ్యమంత్రి అయితేనే మన రాష్ట్రం సూపర్ పాలనగా ఉంటుందని ఆయన అన్నారు.

పులివెందుల నియోజకవర్గం రైతు విభాగ అధ్యక్షులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వైయస్సార్సీపి కార్యకర్త మరియు నాయకులు ప్రతి ఒక్కరు ఈ గ్రామ కమిటీల ద్వారా నే జరగబోయే ఎలక్షన్లలో మనం విజయం సాధించాలంటే కష్టపడి ప్రతి ఇంటికి తిరిగి కూటం ప్రభుత్వం చేసే అరాచకాలను ఎండగట్టి ప్రజలకు తెలియజేసి వచ్చే ఎలక్షన్లలో మళ్లీ మన జగనన్నను గెలిపించుకుందాం అని ఆయన అన్నారు. బూత్ కన్వీనర్ నాగేంద్రనాథ మాట్లాడుతూ ప్రతి ఒక్కరం కష్టపడి ఇష్టపడి మన వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికలలో మళ్లీ మన ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం మళ్లీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేద్దాం అని ఆ గ్రామ ప్రజలకు ఆయన పెంచారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మరియు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హిందువులు ఐక్యతగా మెలగాలి

(మొదటి పేజీ తరువాయి)



నాయకులైన మాజీ రాజ్యసభ సభ్యుడు డా క్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, టిడిపి నియో జకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి, వేంపల్లె జడ్పీటీసీ సభ్యు డు రవికుమార్ రెడ్డి, ఇరు పార్టీల కన్వీనర్లు చంద్ర ఓబుల్ రెడ్డి, రామమునిరెడ్డి, టిడిపి మండల పరి శీలకుడు రఘునాథ్ రెడ్డి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, బిజెపి నాయకులు గాలిహరిప్రసాద్, సుష్మా, శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, ఆయా దేవస్థానాల అర్చకులు, హిందూ బంధువులు తదితరు లు పాల్గొన్నారు.

# నేటి యువత కోసం సెకండ్ ఛాన్స్ షార్ట్ ఫిలిం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నేటి యువత కోసం సెకండ్ ఛాన్స్ షార్ట్ ఫిలిం రూపొందించామని యాక్టర్ సూర్య తెలిపారు. శనివారం ఆయన స్థానిక ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ సెకండ్ ఛాన్స్ షార్ట్ ఫిలిం ప్రస్తుత యువతకు బాగా నచ్చుతుందన్నారు. ఇద్దరు ప్రేమికుల మధ్య నడిచే సన్నివేశాలు, ప్రేమలో వారికి సెకండ్ ఛాన్స్ వచ్చాక జరిగిన పరిణామాలని అద్భుతంగా చిత్రీకరింతామని వివరించారు. ఏఐకే వీడియోస్ యూట్యూబ్ ఛానల్ ద్వారా ఈ షార్ట్ ఫిలిం విడుదల అయిందని తెలిపారు. కార్యక్రమంలో లఘు చిత్ర బృందం డైరెక్టర్ అరుణ్ కుమార్, ప్రొడ్యూసర్ ఏఏకె టీం, ప్రొడక్షన్ మేనేజర్ చంద్ర, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సావియో రెడ్డి పాల్గొన్నారు.

# యాదవవారిపల్లెలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో ఫుడ్ పాయిజన్

(మొదటి పేజీ తరువాయి)




అంబులన్స్‌లో పులివెందుల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. మండల విద్యాశాఖ అధికారి భారతిని వివరణ కోరగా యాదవారిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజనం ఫుడ్ పాయిజన్ అవడంతో 9మంది విద్యార్థులకు అస్వస్థతకు గురి కావడంతో వారికీ వాంతి వీరేచనలు అవడంతో పులివెందులలోని ప్రభుత్వఆసుపత్రి కి 108 వాహనం లో తరలించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి బాగుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు లకు తెలియజేసారు. అలాగే మధ్యాహ్న భోజన నిర్వాహకుల పై ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని అడుగగా వంట ఏజన్సీని మార్చాలని జిల్లా విద్య శాఖ అధికారి చరవాణి ద్వారా తెలియజేయడం జరిగిందని వారు తెలియజేసారు. ఉత్తర్వులు అందిందిన వేంటనే కొత్త ఏజన్సీ కి ఇవ్వడం జరుగుతుందన్నారు.

**పరామర్శించిన వైసిపి నాయకులు :** తొండూరు మండలం యాదవ వారి పల్లిలో మధ్యాహ్న భోజనం వికటించి పది మంది విద్యార్థులకు అస్వస్థత గురి అవడంతో విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చిన్నప్ప ,పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, జిల్లా విద్యా శాఖాధికారి షంషుద్దీన్ తో మాట్లాడి ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





# బోటనీ స్కాలర్ షేక్ ఖాదర్ భాషకు వై.వి.యు. డాక్టరేట్



వైవియు పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్రం విభాగం స్కాలర్ షేక్ ఖాదర్ భాషకు విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. పరిశోధకుడు షేక్ ఖాదర్ భాష వృక్ష శాఖ ఆచార్యులు పి.ఎస్. షావలి ఖాన్ మరియు సహ ఆచార్యులు ఎం. మాదక్క పర్యవేక్షణలో ది సైకలాజికల్ అండ్ మాలిక్యులర్ రెస్పాన్సెస్ టు డ్రాట్ స్ట్రెస్ ఇన్ సీసమమ్ ఇండికమ్ ఎల్. అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాల యానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకాలతో నియమితులైన పరీక్షకుల బోర్డు, వైవా వోస్ కమిటీ సిఫారసుల ఆధారంగా షేక్ ఖాదర్ భాష డాక్టరేట్ కు అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎస్.వీ. కృష్ణారావు స్కాలర్ ఖాదర్‌కు పీహెచ్డీ నోటిఫికేషన్ ప్రకటించారు. షేక్ ఖాదర్ భాష రాసిన పరిశోధన పత్రాలు పలు అంతర్జా తీయ, జాతీయ జర్నల్స్ లో ప్రచు రితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా షేక్ ఖాదర్ భాషను అధ్యాపకులు, స్కాలార్లు, విద్యార్థులు అభినందించారు.

# మత్తు పదార్థాలు సేవించే వారిపై, స్పెషల్ పార్టీలతో కొనసాగుతున్న దాడులు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. శనివారం పాతబస్టాండ్, బుగ్గవంక పరీవాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, రాయల్, రవి థియేటర్ వెనక ప్రాంతం, నారాయణ కాలేజ్, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు.

# ఆటో ప్రయాణికులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన - అర్బన్ సీఐ కె. రమణా రెడ్డి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : ఆటోలలో పరిమితికి మించి మైదుకూరు పట్టణంలో ప్రయాణిస్తున్న మహిళా కూలీలకు, ఆటో డ్రైవర్లకు మైదుకూరు అర్బన్ సీఐ కె. రమణా రెడ్డి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు, ఈ సందరరేగా సీఐ మాట్లాడుతూ ఆటోలలో అధిక సంఖ్యలో ప్రయాణించడం ప్రమాదకరమని, నిబంధనలకు విరుద్ధమని వివరించారు, రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు, ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, భవిష్యత్తులో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్, రాజ్యాంగ హక్కులపై సెమినార్ జయప్రదం

### లేబర్ కోడ్స్ యజమానుల కోసమే.
### ఎల్ఐసి యూనియన్ ఆంధ్ర-తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య
### రాజ్యాంగమే దీపధారి, మార్గదర్శి. అంబేద్కర్ మిషన్ కార్యదర్శి సంపత్ కుమార్





కడప సిటీ, మేజర్‌న్యూస్ : 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ సెప్టెంబర్ నవంబర్ 21 నుంచి కేంద్రం అమల్లోకి తేవడం పరిశ్రమల యజమానుల కోసమేనని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జూన్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య అన్నారు. సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ ఆధ్వర్యంలో "కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్‌లు ఎవరికోసం?" అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల వల్ల కనీస వేతనాలకు గ్యారెంటీ లేదని అన్నారు. యూనియన్ ఏర్పాటు భవిష్యత్తులో కష్టమవుతుందని అన్నారు. సమ్మె నిర్వహించుకోవటం, సమస్యలు పరిష్కరించుకోవటం క్లిష్టంగా మారుతుందని, దీరికాలం పడుతుందని అన్నారు. గిగ్ వర్కర్లకు సంక్షేమం, సంవత్సరానికే గ్రాచుటీ చెల్లింపు బూటకం అని అన్నారు. రాజ్యాంగ పరిధిలోనే ఏ సమస్యలైనా పరిష్కారం అవుతాయని, రాజ్యాంగాన్ని కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని ప్రముఖ న్యాయవాది, బిఆర్ అంబేద్కర్ మిషన్ కార్యదర్శి ఏ సంపత్ కుమార్ అన్నారు "రాజ్యాంగాన్ని కాపాడుకుందాం - అది మనల్ని కాపాడుతుంది" అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్త్రీలకు సమానత్వాన్ని ప్రసాదించిందని, కార్మికులకు హక్కులను ఇచ్చిందని, పౌరులకు స్వేచ్ఛలను గ్యారెంటీ చేసిందని ఆయన అన్నారు. ఆఖరికి వివాదాస్పదమైన, సున్నితమైన అయోధ్య వ్యవహారం, షాబానో వ్యవహారం కూడా కోర్టు పరిధిలోనే పరిష్కారం కావాల్సి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. కాబట్టి రాజ్యాంగమే మనకు మార్గదర్శి, దీపధారి అని ఆయన అన్నారు. సెమినార్ కు అధ్యక్షత వహించిన సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకుంటే ప్రజలకు, లేబర్ కోల్డ్ లను ప్రతిఘటిస్తేనే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. తొలుత భారత రాజ్యాంగ పీఠికని సబికులంతా గొంతు కలిపి చదవడంతో సెమినార్ ప్రారంభమైంది. ఈ సెమినార్లో వివిధ రంగాలకు సంబంధించిన ఉద్యోగ సంఘాల నాయకులు అవధానం శ్రీనివాస్, కె. జగదీష్, జి. నారాయణ రెడ్డి, బి. లక్ష్మీ రాజా, పి. సుదర్శన్ రెడ్డి, ఎస్.ఎ. అజీజ్, అక్బర్ బాషా, డి. శ్రీకృష్ణ, ప్రశాంతి, డి. మహమ్మద్, కె. సుధాకర్, కె. సుధీకర్, ప్రధాన కార్యదర్శి ఎన్. రామకృష్ణారెడ్డి, బి. మనోహర్, కామనూరు. శ్రీనివాసుల రెడ్డి, వి. రామంజుల రెడ్డి, ఎన్. శివశంకర్, డిస్కామ్, ఎం. వెంకటరామరాజు, బి. లక్ష్మీదేవి, పి. వెంకట సుబ్బయ్య, పి. చంద్రారెడ్డి, ఎస్. గోపి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణం కోసం లిటరరీ అసోసియేషన్ క్లబ్ 20 వేలు విరాళం



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గాన స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణం విషయం తెలుసుకున్న లిటరరీ అసోసియే షన్ క్లబ్ అధ్యక్షులు బాలిరెడ్డి, కార్యదర్శి స్వామి నాథ్ రెడ్డి లు 20వేల రూపా యలు విరాళం మొత్తాన్ని వారు క్లబ్ ఆవరణం నందు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కోవిడ్ -19 విపత్తులలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం చేసిన సేవలకు మెచ్చి, అలాగే అంధత్వ నివారణ కోసం కార్నియా సేకరణ (నేత్రదానం), ఉచిత కోచింగ్ రంగాలలో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను స్నేహిత అమృత హస్తం సేవల విస్తృతికి భవన సాముదాయం అవసరం ఎంతై నా ఉందని అందుకు మా వంతు బాధ్యతగా లిటరరీ అసోసి యేషన్ క్లబ్ తరపున 20 వేలు ప్రస్తుతం ఈ విరాళం అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విరాళాలు ఇవ్వదలచిన దాతలు 9966509364 కి సంప్రదించాలని కోరుతూ భవన నిర్మాణం లో భాగస్వాములు అయిన లిటరరీ అసోసియేషన్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# వైఎస్ఆర్సిపి జిల్లా కోర్ కమిటీ సమావేశంలో - రఘురామిరెడ్డి

### పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులకు దిశానిర్దేశం



మైదుకూరు, మేజర్‌న్యూస్: కడపలో శనివారం నిర్వహించిన వైఎస్ఆర్సిపి జిల్లా కోర్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది, ఈ సమావేశానికి మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా రఘురామిరెడ్డి పార్టీ క్రమశిక్షణ, సంస్థాగత బలోపేతం, ప్రజల మధ్య పార్టీ కార్యక్రమాల అమలుపై నాయకులకు కీలక సూచనలు చేశారు, రాబోయే రాజకీయ పరిణామాల దృష్ట్యా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించిన ఆయన, వైఎస్ఆర్సిపి సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు, ఈ సమావేశంలో కడప జిల్లా వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ బాధ్యులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# కొత్త జిల్లాలకు మౌలానా ఆజాద్, అబ్దుల్ కలాంల పేర్లు పెట్టాలి

### ఎంఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ దస్తగిరి



కడప టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉర్దూ భాషను రెండు అధికార భాషగా గుర్తించడంతోపాటు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి కోరారు. శనివారం ఆయన ఎంఆర్ఎఫ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉర్దూను రెండు అధికార భాష గుర్తించారని, తగిన ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలోని ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూను రెండో అధికార భాష గా గుర్తించి తగిన ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లోనూ రాష్ట్ర రెండవ అధికార భాషగా గుర్తించాలని విన్నవించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రలోనూ ఉర్దూ ఉండాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తు న్న జిల్లాలకుఏదో ఒక దానికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టాలని కోరారు. అలాగే మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరును కూడా పెట్టాలని సూచించారు.తద్వారా ముస్లిం మైనార్టీలకు సముచిత ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందన్నారు.ఏదో ఒక జిల్లాలకు వారిద్దరి పేర్లను పెట్టాలని కోరారు. భారత రాష్ట్రపతిగా, శాస్త్ర వేత్తగా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కలాంకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర యోధుడని కొనియాడారు.స్వాతంత్రానంతరం భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన విశేష సేవలందించారని తెలిపారు. నామినేటెడ్ పదవులలో ముస్లిం, మైనార్టీలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా సామాజిక కార్యకర్తలను కూడా గుర్తించాలని సూచించారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాజిక కార్యకర్తలను గుర్తించాలని సూచించారు.

# డైరెక్టర్ బోయపాటిని కలిసిన ప్రొద్దుటూరు అఖండ నాగభూషణం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నందమూరి వీరాభిమానిగా నటసింహ నందమూరి బాలక ృష? నటించిన చిత్రాలలోని ప్రతి పాత్రను ఆవాహన చేసుకుని అదే వేషధారణలో అదే ఆహార్యంతో అందరినీ ఆకట్టుకుంటూ జూనియర్ బాలక ృష? గా, ప్రొద్దుటూరు అఖండ గా పేరు తెచ్చుకున్న మన ప్రొద్దుటూరు కు చెందిన ఆర్ఎంపి డాక్టర్ మచ్చా నాగభూషణం నందమూరి బాలక ృష? నటించిన అఖండ-2 తాండవం విడుదలైన సందరరేగా ప్రొద్దుటూరు నందమూరి యువసేవాసమితి ఉపాధ్యక్షుడు సిజె. వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ లోని అఖండ-2 చిత్ర దర్శకులు బోయపాటి శ్రీను గారిని అఖండ వేషధారణలో ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో బోయపాటి శ్రీను ఎంతో సంభ్రమాశ్చర్యాలకు గురై మచ్చా నాగభూషణంని అభినందించారు.

## కలసపాడు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు




**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని నూతన ఎస్సైగా నియమితులైన ఎస్సై సుభాన్ ను కలసపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు పామూరి బాలిరేడ్డీ మాజీ ఎంపిటిసి కడియం రామసుబ్బయ్య టిడిపి యువ నాయకులు ప్రహల్లాద రెడ్డి మండల యూత్ లీడర్ కల్లూరు దుగ్గి రెడ్డి శనివారం ఎస్సై సుభాన్‌ను మర్యాదగాపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు, మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీ సేవలు ప్రజలకు అందించాలని మీరు మంచి పేరు పొందాలని మేము కోరుతున్నాము అని వారు అన్నారు. ఎస్సై సుభాన్ మాట్లాడుతూ కలసపాడు మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారు అన్నారు ఈ కార్యక్రమంలోపామురి బాలిరెడ్డి,సి ప్రహ్లాదరెడ్డీ,కే. దుగ్గిరెడ్డి,బి కొండారెడ్డి,బి కృషారెడ్డి, మాజీ ఎంపీటీసీ కే. రామసుబ్బయ్య , నాగేంద్ర,జిలానీ,కొండయ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మాయ మాటలు నమ్మొద్దు.... డబ్బు పోగొట్టుకోవద్దు..!

## డిజిటల్ అరెస్ట్ అనే పదం చట్టంలో లేదు

## చిన్న చౌక్ ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఎవరో... ఎక్కడుంటారు తెలియదు. కానీ ఫోన్ చేసి మాయ మాటలు చెబుతారు. డిజిటల్ అరెస్టుల పేరుతో బెదిరిస్తారు. సాయం చేస్తున్నామని చెప్పి బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల నుంచి లక్షల రూపాయలను దోచేస్తారు. పైసలు పోగొట్టుకున్న కొంత సమయానికి తేరుకుంటారు. కానీ అప్పటికే ఆర్థికంగా తీవ్ర నష్టం జరిగిపోతుంది. ఇదంతా చేసేది సైబర్ నేరస్తులే. నేరగాళ్లు ఎంచుకుంటున్న కొత్త పందాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కడప నగరంలోని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి నగర ప్రజలకు సూచించారు. శనివారం సూర్య పేపర్ ప్రతినిధి తో మాట్లాడుతూ సైబర్ నేరాల తీరుపై ఆయన వివరించారు. ఇతరులతో పంచుకోవాలి . ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టుల సంఖ్య పెరిగిపోతుంది. సిబిఐ, ఈడి, నార్కోటెక్, బ్యూరో అధికారుల పేరుతో వీడియో కాల్స్ చేస్తున్నారు. మీ కూతురు, కొడుకు లేదా మీరు ఏదో నేరం చేశారని బెదిరిస్తారు. అధికారులమని వీడియో కాల్స్ లో యూనిఫాంలో కనిపిస్తారు. స్పందించకుంటే వెంటనే అరెస్టు చేస్తాం అని హెచ్చరిస్తారు. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మద్దు నిజమైన పోలీసులు అధికారులు అలా వ్యవహరించరు. అలాంటి సమయంలో ఏం చేయాలో అర్థం కాకపోతే తెలిసిన వారితో పంచుకోవాలి. అంతేకాకుండా ఏపీకే ఫైల్స్ ను క్లిక్ చేయవద్దు. విద్యార్థులు లోన్ యాప్స్, మత్తు పదార్థాల వినియోగంతో నాశనం అవుతాయి. వాటికి దూరంగా ఉండాలని ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి సూచించారు. వ్యక్తిగత విషయాలు పంచుకోవద్దు. ఫోన్ వ్యసనం సైబర్ మోసాలకు వేదికగా మారుతుంది. దీని నుంచి విద్యార్థులు బయటికి వస్తే మోసాల నియంత్రణ సాధ్యమవుతుంది. సైబర్ మోసాలు నానాటికి పెరగడానికి కారణం డబ్బే కొత్త వ్యక్తులతో వ్యక్తిగత విషయాలు పంచుకోవద్దు. అనవసరమైన లింకులు క్లిక్ చేయవద్దు. ఫోను ప్రయోజనాల కోసం వినియోగించాలి తప్ప అనవసరమైన విషయాలతో కాలక్షేపం చేయకూడదు. ఉచితం అంటేనే మోసం.... ఉచితం అంటేనే మోసం అన్నది ప్రతి ఒక్కరు గమనించాలి. ఉచితంగా ఏదీ రాదు. లోన్ యాప్ డౌన్లోడ్ చేస్తే... ఫోన్లోని పూర్తి సమాచారం వారి చేతుల్లో పెట్టినట్టే. ప్రస్తుతం ఇంట్లో ఖాళీగా ఉంటున్నామని కొందరు గ ృహిణులు ఏదో చేయాలన్న తపనలో సైబర్ వలలో చిక్కుకొని బయటికి చెప్పుకోలేకపోతున్నారు.

**ఇలా ఫిర్యాదు చేయవచ్చు :** సైబర్ నేరాల్లో ఎవరైనా మోసపోతే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేయాలి నేరం ఎలా జరిగింది. ఉంటున్న ప్రాంతం వివరాలు చెబితే వెంటనే పోగొట్టుకున్న నగదు నిలుపుదల చేసేందుకు రిక్వెస్ట్ ను నమోదు చేస్తారు. ఆ తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలి. అంతేకాకుండా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లోను ఫిర్యాదు చేయవచ్చు.

# ఇప్పట్ల గ్రామంలో 'పల్లె నిద్ర'తో ప్రజలకు మరింత చేరువ : ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని లింగాల మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామంలో శుక్రవారం రాత్రి పల్లె నిద్రలో భాగంగా ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు. ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్ పి. నచికేతన్ విశ్వనాథ్ ఐపీఎస్ మరియు రూరల్ సీఐ, ఎన్ వి. రమణ ఆదేశాల మేరకు రాత్రి 'పల్లె నిద్ర లో భాగంగా ఇప్పట్ల గ్రామస్థులతో సమావేశం నిర్వహించి.వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబరు మోసాలకు గురవుతున్నారని, అలాగే నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని ఆ గ్రామ ప్రజలకు ఆయన వివరించారు. అలాగే అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎనోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి సొమ్ము చేసుకుంటారని ఆయన వారికి వివరించారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలని, ఉత్తమ మార్గంలో నడిపి, ఉన్నత స్థానాలకు చేరుకొనే మీ పిల్లల భవిష్యత్తు మార్చాలని ఆయన వివరించారు. అలాగే మీ పిల్లలు టెన్త్ క్లాస్ నుండి పైన చదువుతున్న విద్యార్థులను మీ పిల్లలను మీరే గమనిస్తూ ఉండాలి . లేదంటే చెడు వ్యసనాలకు గురయ్యే అవకాశం ఎంతైనా ఉందని ఇంటర్, డిగ్రీ,చదువుకొనే సమయంలో మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు అలవాటుపడకుండా ఒక కంట వారిని కనిపెట్టాలన్నారు. అలాగే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ జ్వరం పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## స్టేట్ వైసిపి డాక్టర్స్ వింగ్ సెక్రెటరీ డా.కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** స్క్రబ్ టైఫస్ జ్వరం పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైసిపి రాష్ట్ర వైద్యుల విభాగపు సెక్రెటరీ, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ జ్వరం బ్యాక్టీరియా ద్వారా మైట్స్ కుట్టడం వల్ల వస్తుందన్నారు. అందువల్ల పొదలు ఎక్కువగా ఉన్నచోట తడి నేలపై జాగ్రత్తగా ఉండాలి. పొదలు ఎక్కువగా ఉన్నచోటికి పిల్లలు వెళ్లకుండా చూసుకోవడం, పెద్దలు కాళ్లకు కూడా షూస్ లేదా సాక్స్ వేసుకోవాలన్నారు. జ్వరం, జలుబు, తలనొప్పి, కండరాల నొప్పులు తదితర లక్షణాలు కనిపిస్తే తక్షణమే డాక్టర్స్ సలహా మేరకు సరైన చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకంగా మారుతుందన్నారు. పొదలు ఎక్కువగా ఉన్నచోట పెర్మెత్రిన్ అనే స్ప్రే ని వాడితే జబ్బు వ్యాప్తిని అరికట్టవచ్చు. ఒకవేళ జ్వరం ఎక్కువగా వచ్చి పై లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్స్ దగ్గరికి వెళ్లి చికిత్స చేసుకోవడం మంచిదన్నారు. డాక్టర్స్ సూచన మేరకు డాక్సీసైక్లిన్ లాంటి యాంటీబయాటిక్స్ వాడి జబ్బు నుండి నివారణ పొందవచ్చు అన్నారు.

# గుడిపాడులో ఇమ్యూనిజేషన్ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ

## - టీకాలు జాగ్రత్తగా వేయాలి

## - డిఎంహెచ్ ఓ డాక్టర్ కె. నాగరాజు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఇమ్యూనిజేషన్ (టీకా) కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ( డియ్యం హెచ్ఓ) డా. కె. నాగరాజు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన టీకాలు వేసేటప్పుడు వైద్య సిబ్బంది తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు మరియు కోల్డ్ చైన్ నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా, వాక్సినేషన్ ప్రక్రియలో ఉపయోగించే ఐస్ ప్యాక్స్ యొక్క స్థితిని గమనించాలని, తెలిపారు. అంతేకాకుండా, ఏఎన్ఎంలు తమ వద్ద టీకా వేయాల్సిన వారి డ్యూ లిస్ట్ కచ్చితంగా ఉంచుకోవాలని, దీని ద్వారా ప్రతి ఒక్కరికి సకాలంలో టీకా అందేలా చూడాలని తెలిపారు. అంతేకాకుండా, టీకా వేసే సమయంలో ఏ టీకా ఎందుకు వేస్తున్నారో వివరించడంతో పాటు, తరువాత మళ్ళీ ఎప్పుడు వాక్సిన్ వేయించాలి మరియు దాని కోసం ఎక్కడ పాల్గొనాలో తల్లిదండ్రులకు సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా తెలియజేయాలని ఆదేశించారు. ఇమ్యూనిజేషన్ కార్యక్రమం జరిగే విషయాన్ని ప్రజలకు ముందు రోజునే తెలియజేయాలని సూచించారు, దీనివల్ల ఎక్కువ మంది సేవలను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. వైద్య సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు యూనిఫాం ధరించాలని, ఇమ్యూనిజేషన్ కార్యక్రమం గురించి ప్రజలకు ముందు రోజునే సమాచారం అందించాలని డా. నాగరాజు గారు సూచించారు. భద్రతా ప్రమాణాలలో భాగంగా, టీకాలు ఇచ్చిన అనంతరం వాటిని పారవేయడానికి హబ్ కట్టర్ తప్పనిసరిగా ఉపయోగించాలని ఆదేశించారు. ఈ సందరరేగా ఆయన ఆర్ బి ఎస్ కే , ఎన్ సిడి - సి డి4.0 ఇండికేటర్ల అమలు తీరును సమీక్షించి, గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓడాక్టర్ వి.మల్లేసు, ఎపిడామోలాజిస్ట్ ఖాజామొహిద్దీన్, ఎస్.ఓ ఏ. రమేష్, ఏఎంఓ వెంకటరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ రోషిణి, ఎంపీఎచ్ ఈఓ పి. రాజగోపాల్, పీహెచ్ఎన్ విజయ కుమారి, హెల్త్ సూపర్‌వైజర్స్ కె. వీరాంజనేయులు, డి. వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ (యం) యన్. జనార్ధన్ రావు, ఎంఎల్ హెచ్ పి హరి ప్రియా, ఏఎన్ఎం లు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25న జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో సగర కులస్తుల ఉచిత వివాహ పరిచయ వేదిక



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 25వ తేదీ స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జిల్లా సగర సంఘం కార్యాలయంలో ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నామని రాష్ట్ర సగర జేఏసీ చైర్మన్ మాదాసు మురళి తెలిపారు. ఈ విషయమై శనివారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జిల్లా సగర సంఘం కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సగర జె.ఏ.సి ఆధ్వర్యంలో 3 వ సారి ఉచిత పరిచయ వేదిక ఏర్పాటు చేయడం అభినందించ తగ్గ విషయం అన్నారు. ఈ వేదికను రాష్ట్రంలోని సవర కులస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివాహ పరిచయ వేదికను పెళ్లి కానీ యువతి యువకులు మీ బయోడేటా, ఫోటోలను 22 తారీకు లోపల అందజేసి మీ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పంజగల మురళి కల్పలత, బ్యాంకు మేనేజర్ ఉప్పర కొండయ్య, ప్రొద్దుటూరు పట్టణ గౌరవ అధ్యక్షులు రాజువారి వెంకట సుబ్బయ్య, ఆర్టీసీ డిపో మాజీ మేనేజర్ వర్రా చిన్న మద్ది లేటి, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి ఎక్కలూరు సురేష్, గౌరవ అధ్యక్షుడు వంగనూరు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తాతిరెడ్డిపల్లిలో శ్రీ కోదండ రామాలయం ప్రథమ వార్షికోత్సవం



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని తాతిరెడ్డిపల్లె గ్రామంలో సంవత్సరం క్రితం ప్రతిష్టించబడిన శ్రీ కోదండ రామాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆచార్య వేద పండితులు పంచాంగం రామ్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 6:00 గంటల నుండి స్వామివారికి అభిషేకాలు అర్చనలు పూజలు నిర్వహిస్తున్నట్టు ఆయన అన్నారు. ఉదయం 8:00 గంటల నుండి మూర్తులకు పుణ్య నది జల సుగంధ ద్రవ్య సహిత మహా స్నానం శతకలాభిషేకం మరియు శాంతి హెూమం అలాగే 10 :00గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం స్వాములవారికి ముత్యాలు,పగడాలు, తలంబ్రాలతో అత్యంత వైభవంగా కొనసాగిస్తున్నట్టు ఆయన అన్నారు. అలాగే ఆ గ్రామంలోని 101 మంది దంపతులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు రామ్ కుమార్ వర్మ స్వామి అన్నారు. 12:00 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు గ్రామ పెద్దలు తెలిపారు. అలాగే సాయంత్రం 4:00 గంటల నుండి ఆ గ్రామంలో గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్టు ఆ గ్రామ పెద్దలు తెలిపారు.

## హిందూ సమ్మేళనంలో తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి, హిందూ సమ్మేళనంలో పాల్గొన్నారు. శనివారం స్థానిక మధురెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో పీఠాధిపతులు తురియానంద సరస్వతి స్వామి, స్వరూపనంద గిరి స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతులను తులసిరెడ్డి శాలువలతో సత్కరించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ హిందూ మతం అత్యంత ప్రాచీనమైందని, క్రీస్తుపూర్వం 2300 సంవత్సరాల నుంచి సింధూ నాగరికతతో ప్రారంభమైందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 116 కోట్లు మంది హిందూ మతాన్ని ఆచరిస్తున్నారని, 94 శాతం మంది భారతదేశంలో ఉన్నారన్నారు. అహింస పరమో ధర్మ, ధర్మో రక్షతి రక్షిత, ఆత్మవత సర్వభూతానం అని హిందూ మతం చెబుతుందన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమే అని తులసిరెడ్డి అన్నారు.

# ఇంధన పొదుపు పర్యావరణ పరిరక్షణకు అవసరం

### నేడు జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి సంవత్సరం, భారతదేశం డిసెంబర్ 14న నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్‌ను పాటిస్తుంది. నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే అనేది ఇంధన పొదుపు ప్రాముఖ్యత గురించి భారతదేశంలోని ప్రజలలో అవగాహన కల్పించడం. శక్తి వ ృధాను తగ్గించడం, వనరులను కాపాడుకోవడంలో ప్రజలు ప్రతి ఒక్కరూ తమ వంతుగా క ృషి చేయాలని చెపుతుంది. ముఖ్యంగా, శక్తి వినియోగాన్ని తగ్గించడం, దానిని సమర్థవంతంగా ఉపయోగించుకునేలా ప్రజలను ప్రోత్సహించడం ఈ రోజున ప్రధాన లక్ష్యం. జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ఆర్థికపరమైన పెరుగుదల పునర్నిర్మాణ రంగం ముఖ్యంగా ఇంధన రంగంపైనే ఆధారపడి ఉంది. ఈ రంగానికి ప్రత్యేకత కల్పిస్తూ మొత్తం ప్రణాళికలో 30 శాతం ఈ రంగానికే కేటాయించబడింది. ఆర్థిక రంగంలో సరళీక ృత విధానాల ద్వారా ఇంధనం డిమాండ్ అధికమైంది. ఈ డిమాండ్, సప్లైల మధ్య సమన్వయం కోసం తీసుకున్న వివిధ రకాల వ్యూహాలతో ఇంధనాన్ని పరిరక్షించడమే తక్షణ కర్తవ్యంగా మారింది. ఇంధనాలు అమూల్యమైనవి. వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. ఇంధనాలు వ ృథా వల్ల డబ్బు ఖర్చుకాకవడమే కాకుండా, ఇంధనానికే షార్టేజ్ వచ్చే ప్రమాదం కూడా ఉంది. ఈ రెండింటిని మించి వాతావరణ కాలుష్యం పెరగడం, ఇంధనాలను ఖర్చుపెట్టడంవల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. నదీనదాలు ఎండిపోవడం, ఓజోన్ పొరకు మరింత చిల్లులు పడటం లాంటి అనర్థాలతో పాటు వాతావరణ కాలుష్యం అతివ ృష్టి, అనావ ృష్టి, భూకంపాలు, మితిమీరిన ఎండలు లాంటి ప్రమాదాలు, ప్రక ృతి వైపరీత్యాలన్నిటికీ కారణమౌతుంది. కనుక, ఎలా చూసినా ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యం.

**పాఠశాల స్థాయి నుంచే అవగాహన**

విద్యుదుత్పత్తి కేంద్రాల నుంచి వినియోగదారుడికి కరెంటు చేరేలోగా సుమారు 20.66 శాతం నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. ఈ నష్టాలను పూర్తిగా నివారించే అవకాశం లేకున్నా, 6-8శాతానికి వాటిని పరిమితం చేయవచ్చు. ఇది సాధ్యం కావాలంటే ప్రభుత్వాలు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగాలి. ఇంధన ఆదాకోసం ఆయా రంగాల్లో అవసరమైన పెట్టుబడులు పెట్టాలి. నాసిరకం పరికరాల తయారీని నిరోధించి, ఇంధన పొదుపునకు సంబంధించిన చట్టాలను సమర్థంగా అమలు చేయాలి. పునరుత్పాదక ఇంధన వనరులపై మరింతగా ద ృష్టి సారించడమూ అత్యావశ్యకం. ఇంధన ఆదాపై పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సరైన అవగాహన పెంపొందించాలి. ప్రతి పౌరుడూ తన కొనుగోలు శక్తి మేరకు కాకుండా, సామాజిక బాధ్యతగా అవసరానికి తగ్గట్టుగా మాత్రమే ఇంధన వనరులను వినియోగించాలి. తద్వారా ప్రత్యక్షంగా వ్యక్తులపై భారం తగ్గుతుంది. పరోక్షంగా దేశాభివ ృద్ధికి, పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతుంది.

**బయో ఇంధనాలు వాడాలి**

అయితే క్రమేపీ మనం వాడుతున్న ఇంధన వనరులు తరిగిపోవడమే కాకుండా పలు రకాల పర్యావరణ సమస్యలను తెచ్చిపెట్టాయి. వాతావరణ సమతుల్యం దెబ్బతిన్నది. కలుషిత ఉద్గారాల వల్ల గాలి కాలుష్యం, జలకాలుష్యం జరిగి మానవుడు రోగాల పాలవుతున్నాడు. భూతాపం విపరీతంగా పెరిగిపోయింది. ప్రపంచమంతా 'గ్లోబల్ వార్మింగ్'పై గగ్గోలు పెడుతున్నది. చెట్లను నరికి, వాటిని కూడా ఇంధనంగా వాడడం వలన గాలిలో అవాంఛనీయ వాయువులు పెరిగిపోయాయి. మనం పీల్చే గాలి స్వఛతేను కోల్పోయింది. ప్రాణాధార ఆక్సిజన్ పరిమాణం తగ్గిపోయింది. జల కాలుష్యం వలన తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించడానికి తాగునీటిని శుద్ధి చేసే యంత్రాలొచ్చాయి. మన అవసరాలను ఆధారం చేసుకుని, త్రాగునీరు ఇప్పటికే వ్యాపారాత్మకమైన అంగడి సరుకుగా మారిపోయింది. ఇక ముమ్ముందు నీటి వలే గాలి కూడా పెద్ద వ్యాపారంగా మారుతుందనడంలో సందేహం లేదు. కలుషితగాలికి ప్రత్యామ్నాయంగా కొన్ని దేశాలలో స్వఛమైన గాలిని బంధించి విక్రయించడం కూడా జరుగుతున్నది. అయితే ఈ విషయం చాలా మందికి తెలియకపోవచ్చు. అయితే సమీప భవిష్యత్తులో నీటి శుద్ధి యంత్రాల వలే గాలిశుద్ధి ప్లాంట్లు కూడా ఆవిరర్పించక తప్పదు. భవిష్యతులో ఎదురయ్యే ఇంధన వనరుల సమస్యను అధిగమించడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వాడకం తప్పనిసరి. నార్వే లాంటి దేశాలు ఇప్పటికే పునరుత్పాదక వినియోగ ఇంధనాల (రెన్యూవబుల్ ఎనర్జీ)ను ఉపయోగించి విద్యుదుత్పత్తిని చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. ఆస్ట్రేలియా లాంటి దేశాలు విద్యుత్తో నడిచే వాహనాలను పూర్తిగా వినియోగంలోకి తెచ్చి, శిలాజ ఇంధనాలైన పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా నడిచే వాహనాలను అరికట్టి, కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్ లాంటి ఉద్గారాల విడుదలకు కొంతవరకు అడ్డుకట్ట వేయడం జరిగింది. చైనా, ఆస్ట్రేలియా, యూ.కె, స్విట్జర్లాండ్, జర్మనీ, నెదర్లాండ్ వంటి దేశాలు ఎలక్ట్రిక్ వాహనాలను అధికంగా వినియోగిస్తున్నారు. సాంప్రదాయ ఇంధన వనరుల వినియోగంలో దూకుడుమీదున్న అమెరికా కూడా బయో ఇంధనాల వాడకంపై ద ృష్టి పెట్టడం ముదావహం.

**రాబోవు పరిణామాలపై ద ృష్టిపెట్టాలి..**

శిలాజ ఇంధనాలు ప్రక ృతిసిద్ధంగా ఏర్పడినవే. ఇవి ఏర్పడడానికి లక్షలాది సంవత్సరాలు పట్టింది. ఇవి తరిగిపోవడానికి ఎంతో సమయం అవసరం లేదు. బొగ్గు, పెట్రోలియం లాంటి శిలాజ ఇంధనాలపై ఆధారపడి మనుగడ సాగిస్తున్న ప్రపంచం ఈ రకమైన ఇంధన వనరులు పరిసమాప్తమైన తర్వాత కుప్పకూలిపోక తప్పదు. ప్రపంచ అభివ ృద్ధి రథచక్రాల నడక ఆగిపోక తప్పదు. ప్రపంచం దారుణమైన అస్తవ్యస్త పరిస్థితులను ఎదుర్కోక తప్పదు. అందుకే అన్నిదేశాలు మొద్దునిద్ర వీడుతున్నాయి. రాబోవు విపత్కర పరిణామాలపై ద ృష్టి పెడుతున్నాయి. అయితే ఈ క ృషి సరిపోదు. ఒకసారి వినియోగానికే తప్ప, పునరుత్పత్తికి, పునర్వినియోగానికి పనికిరాని సాంప్రదాయ ఇంధన వనరుల వినియోగాన్ని తగ్గించి, సౌరశక్తి, పవన శక్తి, తరంగ శక్తి వంటి కాలుష్య రహితమైన సాంప్రదాయేతర పునరుత్పాదక ఇంధనాలపై ద ృష్టి సారించాలి. మన దేశంలో కూడా బొగ్గు నిక్షేపాలు అధికంగా ఉన్నప్పటికీ సౌరశక్తి, వాయుశక్తి ఆధారిత విద్యుత్పై ద ృష్టి కేంద్రీకరించడం శుభపరిణామం. మన ప్రణాళికలు భవిష్య అవసరాలకు తోడ్పాటు నందించాలి. ఇంధన రంగంలో వినూత్నమైన మార్పులు సంతరించుకోవాలి.

## మహిళకు అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని మహిళ అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యుఐ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, క ృప ఆగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టీ వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, ప్రసన్న కుమార్, కిరణ్ కుమార్, సురేష్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతరెడ్డి సంఘం బలోపేతానికి కృషి



శిరెడ్డి జ్యోతిరెడ్డి గజ్జల వేమారెడ్డి ఇరగంరెడ్డి శివారెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : అఖిలభారత రెడ్డి సంఘంను జిల్లా లో బలోపేతానికి క ృషి చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కందుల వాసంతి రెడ్డి లు వెల్లడించారు. శనివారం పొద్దుటూరు నియోజకవర్గం అఖిల భారత రెడ్డి సంఘం అధ్యక్షులుగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఇరగంరెడ్డి శివారెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులుగాప్రొద్దుటూరు మండలం, గోపవరం గ్రామానికి చెందిన గజ్జల వేమరెడ్డిని, అలాగే అఖిల భారత రెడ్డి సంఘము మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు గాదువ్వారు మండలం, గుడిపాడు గ్రామానికి చెందిన దేశిరెడ్డి జ్యోతిరెడ్డి ని నియమించిట్లు అధ్యక్షులు రాజశేఖరరెడ్డి, వాసంతిరెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘములో ఆయా విభాగాల్లో పదవులు పొందిన వారికి అభినందనలు తెలియజేశారు. వీరి నాయకత్వంలో రెడ్డి యువత, మహిళలు ఐక్యంగా ముందుకెళ్లి సమాజాభివ ృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. రెడ్డి సమాజ ఐక్యమే తమ బలం అని, మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# తెదేపా కార్యకర్త మృతి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని కలసపాడు గ్రామంలో వినాయక నగర్ నందు తెదేపా కార్యకర్త పోకల మల్లికార్జునరెడ్డి (27) శనివారం ప్రమాదవశాత్తుమెట్ల నుంచి కిందపడి మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు మృతుని తండ్రి ఇటీవలనే మరణించడం జరిగింది కుమారుడు మరణించడం పట్ల మృతుని తల్లి తీవ్ర మనస్థాపన గురి కావడం జరిగింది మృతునికి ప్రభుత్వం సహాయం అందించాలని పలువురు కోరుతున్నారు.

# రబీ పంటలు రైతులకు ఆసరా

## ఆశాజనకంగాశనగ పంట - అనుకూలించిన వాతావరణం



రాజుపాళెం,మేజర్‌న్యూస్ : జిల్లాలో రబీలో కొద్దిగా ఆలస్యంగా విస్తారంగా శనగ పంట సాగు చేశారు నల్లరేగడి భూముల్లో సాగుకు ఈ పంట అనుకూలంగా మారుతుంది పదునైన వర్షానికి పంట సాగు చేసిన రైతులకు గత కొన్ని రోజుల క్రితంతుఫాన్ ప్రభావంతో కురిసిన ఒక మోస్తరు వర్షానికి శనగ పంటకు ఇబ్బందులు లేకుండా ఉంది చలి మంచుతో ఈ పంట సాగుకు అనుకూలంగా ఉంటుంది అందుకు తగినట్టుగా వాతావరణ పరిస్థితులు ప్రస్తుతానికి ఇబ్బంది లేకుండా ఉంది పంట ఏపుగా పెరుగుతూ కళకళలాడుతోంది అక్టోబర్ నెలలో సాగు కావలసినశనగ అధిక వర్షాల కారణంగా నవంబర్ నెలలో పంటను సాగు చేశారు శనగ పంట సాగులో పెద్దముడియం మండలం తర్వాత రెండో స్థానంలో రాజుపాళెం మండలం నిలుస్తుంది సుమారుగా 25 వేల ఎకరాలలో పంట సాగు అయిందని అంచనా గత ఏడాదిరబీలోరాజుపాళెంమండలంలో వ్యవసాయ అధికారుల గణాంకాల మేరకు 22302 వేల ఎకరాల్లో శనగ పంటను సాగు చేశారు ప్రస్తుతంవ్యవసాయ అధికారులు ఈ పంట సాగుకు ఈ క్రాప్ నమోదు చేయాల్సి ఉంది ఇప్పుడున్న పంటను ఆధారంగా మంచి దిగుబడులు వస్తాయని రైతులు ఆశాజనకంగా ఉన్నారు ఈఏడు తెల్ల శనగపంట సాగు గణనీయంగా తగ్గిపోయింది గతంలో క్వింటాల్ రూ 10 వేలవరకు పలికిన తెల్ల శనగ ధరలు తగుముఖంపట్టాయి మండలంలోని చిన్న శెట్టిపల్లె పొట్టిపాడు పర్లపాడు కుమ్మర పల్లె గోపాయ పల్లె పగిడాల అర్కటవేముల రాజుపాళెం తదితరు గ్రామాల్లో శనగ పంట సాగు విస్తారంగా సాగు చేశారు అయితే పంట చేతికి వచ్చేంతవరకు రైతులకు ఆందోళన కలిగిస్తూనే ఉంటుంది శనగ పంట తో పాటు కొంతమేర తెల్ల కుసుమ బరిగపంటలు సాగులో ఉన్నాయి

# ఎన్జీఓ సీటీ యూనిట్ కార్యవర్గ సమావేశం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప ఏపీ ఎన్జీఓ హోమ్ నందు కడప సీటీ కార్యవర్గ సమావేశం అధ్యక్షులు కంభం చిన్నయ్య,కార్యదర్శి శైలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ముఖ్య అతిధిలుగా కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి పి నిత్య పూజయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యం వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసన్ జిల్లా కోశాధికారి నాగేశ్వర్ రావు హాజరయ్యారు.సీటీ యూనిట్ లో ట్రాన్సార్స్ వల్ల ఖాళీ అయినా 9 పోస్ట్స్ కు శనివారం కార్యవర్గంలో నూతనంగా ఏక గ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది.జి సాంబ శివరావు సిటీ కార్యదర్శి ఇరిగేషన్ డిపార్ట్ మెంట్,పి మల్లికార్జున రెడ్డి సహా అధ్యక్షుడు ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్, యం. వెంకట రామరాజు ఉపాధ్యక్షుడు సిరి కల్చర్ డిపార్ట్ మెంట్, వై. అంకిరెడ్డి ఉపాధ్యక్షులు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్. జి వెంకట రాజశేఖరం జాయింట్ సెక్రటరీ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్, పి సి రాజేష్ రెడ్డి డి ఈ సి మెడికల్ డిపార్ట్ మెంట్, గణేష్ చౌదరి జాయింట్ సెక్రటరీ సచివాలయం డిపార్ట్ మెంట్ పి యస్ సంగీత జాయింట్ సెక్రటరీ (ఉమెన్) సచివాలయం డిపార్ట్ మెంట్ విజయ్ కుమార్ ట్రెజరర్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి టి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు సి దస్తగిరి, జిల్లా సంయుక్త కార్యదర్శులు ఎస్ నరసింహారెడ్డి ,ఎన్ రాజశేఖర్, డి.పద్మనాభరావు ఇరామియా, ఎన్ జి వో సీటీ నాయకులు పాల్గొన్నారు.

# కమనీయం... శ్రీనివాస కళ్యాణం





**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం, కోరిన కోర్కెలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం శనివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో కమనీయం గా జరిగింది. ఈ సందర్భంగా గోవింద భక్త బృందం ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ వేదిక పై తిరుమల అర్చక బృందం వారి వేదమంత్రోచ్చారణల నడుమ, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణల మధ్య కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పద్మావతి, మహాలక్ష్మి సమేత శ్రీనివాసుని కల్యాణం తిలకించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నమయ్య సంకీర్తనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, మాజీ టిటిడి బోర్డు మెంబరు మారుతీ ప్రసాద్ తదితర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుండి పార్టీ పటిష్టం కావాలి

## మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి





**చాపాడు మేజర్‌న్యూస్:** గ్రామస్థాయి నుండి పార్టీ సభ్యులు పటిష్టం కావాలని అప్పుడే పార్టీ అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని అల్లాడుపల్లె దేవళాలులో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ పటిష్టం చేయడం కోసం కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ సబ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు త్వరలో కమిటీ సభ్యులకు పార్టీ ఐడి కార్డు అందిస్తామన్నారు. పార్టీలో కోవార్ట్‌లకు స్థానం లేదని పార్టీ కోసం కష్టపడే వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# చెడు మార్గంలో పయనించి జీవితాలు నాశనం చేసుకోవద్దు..!

## అర్బన్ సీఐ లింగప్ప



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** చెడు మార్గంలో పయనుంచి మీ ఉజ్వలమైన జీవితాలు నాశనం చేసుకోవద్దుఅనిఅర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బద్వేలు అర్బన్ పరిధిలోని చెడు నడత గలవారికి అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కార్యాలయము నందు శనివారం బద్వేలు అర్బన్ సి.ఐ లింగప్ప కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్ప్రవర్తన తో జీవించాలని అప్పుడే సమాజంలో మీకు కీర్తి ప్రతిష్టలు వస్తాయని అన్నారు. చెడు నడత కలవారికి పోలీస్ స్టేషన్ సీఐ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బద్వేలు అర్బన్ సి.ఐ లింగప్ప హెచ్చరించారు.

## ఈశ్వరీ దేవిని దర్శించుకున్న రఘురాం రెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** ఈశ్వరి దేవి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా శనివారం మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మఠాధిపతి వేరు శివకుమార్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు ఆయనతోపాటు వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు రత్న కుమార్ సొసైటీ మాజీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి దుగ్గిరెడ్డి ఉమాపతి భాస్కర్ రెడ్డి గురుమూర్తి తదితరులు ఉన్నారు.

## బిటెక్ రవి పరామర్శ

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డిని, నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి పరామర్శించారు. శనివారం జయరామిరెడ్డి నివాస గృహానికి బిటెక్ రవి చేరుకుని ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. గత కొన్ని రోజులుగా జయరామిరెడ్డి అనారోగ్య సమస్యతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం తన నివాస గృహానికి చేరుకున్నారు. విషయం తెలిసిన ఇంఛార్జీ బిటెక్ రవి, పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేత షబ్బీర్‌లు ఆయనను కలిశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీకి తమ విలువైన సేవలు, సూచనలు అందించాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శివకృ ష్ణారెడ్డి, వేమాకుమార్, యాసిన్, మారుతి, వెంకటేష్, హరికుమార్ రెడ్డి, అశోక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు తొలగేలా పనులు చేపట్టండి

### టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని 40, 48వ డివిజన్లో డ్రైనేజీ కాలువలను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించిన టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సమస్య పరిష్కారానికి నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిల్డప్ ఏరియాలోని సిమ్లా ఫంక్షన్ హాల్ ఎదురుగా మురుగునీరు నిలిచి ఉండడాన్ని గమనించిన ఆయన పై విధంగా వెంటనే సమస్య పరిష్కరించాలని, డ్రైనేజీలో మురుగు నిలువ ఉండడం వల్ల దోమల ఉత్పత్తి అధికమై, ప్రజలకు అనారోగ్యాలు తలెత్తే అవకాశం ఉందని, మురుగు విధంగా పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు డివిజన్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## గొందిపల్లిలో వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీలు ఏర్పాటు

### కార్యకర్తలే వైఎస్సార్సీపీకి పట్టుగొమ్మలు - కన్వీనర్, జడ్పీటీసీ,ఎంపీపీ



**వేముల, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ కి పార్టీ కార్యకర్తలే పట్టుగొమ్మలు అని వైకాపా మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష? రెడ్డి,ఎద్దుల విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. వేముల మండలం లోని స్థానిక గొందిపల్లి గ్రామపంచాయతీలలో శనివారం మధ్యాహ్నం వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటుకు వైకాపా మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోగటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణరెడ్డి ఆద్వర్యంలో కమిటీల నిర్మాణం చేపట్టారు. గొందిపల్లిలో గ్రామస్థులతో కలసి రచ్చబండ నిర్వహించి వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులుతో కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలే వైఎస్సార్సీపీకి పట్టుగొమ్మలు అని, గ్రామ స్థాయి నుంచే వైసిపి పార్టీని మరింత పటిష్టంగా సంస్థాగతంగా బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామకమిటీల నియామక కార్యక్రమం జరుగుతోందన్నారు. పార్టీలో కోవర్టులకు తావు లేదు అని అలాంటి వారిని గుర్తించాలని అన్నారు. పార్టీకి విధేయులు పార్టీ కోసం కష్టపడ్డ వారికి కమిటీలో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన, పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో జగనన్న ఉన్నారని భవిష్యత్‌లో కమిటీ సభ్యులకు అన్ని విధాలుగా ప్రాధాన్యత ఉంటుందని ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు. కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడదాం అని,జగన్ అన్నను మళ్ళీ ముఖ్యమంత్రినీ చేద్దామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వచ్చేది మన ప్రభుత్వమేనని జగనన్న 2.0 ద్వారా ప్రతి కార్యకర్తకు న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటారు అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వైసిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఎన్నికలలో గెలిచి వైసీపీ సత్తా చాటాలన్నారు ప్రజలకు కార్యకర్తలకు ఏ ఇబ్బంది కలిగిన మీరు అర్ధరాత్రి ఫోన్ చేసినా సమస్యకు స్పందించి పరిస్కరిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ గంగిరెడ్డి, రామిరెడ్డి, ఆంజనేయ రెడ్డి,రాఘవ రెడ్డి, ఆర్ఐ ఆంజనేయ రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రామమోహన్ రెడ్డి, ఆనంద రెడ్డి, దేవేంద్రరెడ్డి, చిన్న గంగిరెడ్డి, ప్రసాద్ రెడ్డి,వెంకట శివారెడ్డి, శివారెడ్డి, ముసలయ్య, కరుణాకర, పుల్లయ్య, రాంపుల్లయ, రమేష్,బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఐటీ విభాగం సుభాష్ రెడ్డి, సోషల్ మీడియా సోహైల్, మదన మోహన్ రెడ్డి, కడప జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యులు చల్లా సునీల్ కుమార్, నాయకులు కార్యకర్తలు అభిమానులు కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఉన్నారు.

## వైభవంగా ముగిసిన నరసింహ స్వామి మార్గశిర మాసం పూజా అభిషేక కార్యక్రమం..!





**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం వల్లేర వారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మార్గశిర మాసం ప్రారంభంతో నాల్గవ చివరి శనివారం సందర్భంగా వైభవంగా నరసింహ స్వామికి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి మాట్లాడుతూ 16/ 12/2025వ తేదీన స్వామి వారి జన్మ నక్షత్రం అలాగే మంగళవారం రోజున నరసింహా స్వామిని దర్శించుకోవటం వలన సర్ప దోషం,సంతాన సమస్య ఉన్న వాళ్లకి కి దోషాలు ఎమి అయినా ఉంటే తొలగి పోయి సంతానం కలుగుతుంది అని ఈ విశిష్టమైన మాసం అలాగే వారం స్వామి జన్మ నక్షత్రం కనుక భకు _లు స్వామి దర్శించుకొని గ్రహ దోషాలు, సర్ప దోషాలను తొలగించుకొని సంపూర్ణ ఆశీర్వాదం స్వికరించ వలసినది స్వామివారు తెలియజేశారు, తదుపరి స్వామివారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది,అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించినవారు గోపవరం మండలం బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన మాలే.రామక్రిష? రెడ్డి ధర్మపత్ని ప్రమీలమ్మ, వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా 35000 కేసులు పరిష్కారం

### 9 కోట్ల 50 లక్షల రూపాయలు కక్షిదారులకు చెల్లింపు

**కడప, మేజర్‌న్యూస్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది. జిల్లా వ్యాప్తంగా 28 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. కడప నందు 7, ప్రొద్దుటూరు నందు 4, రాజంపేట నందు 3, రాయచోటి నందు 4, బద్వేల్ నందు 2, సిద్ధవటం, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, నందలూరు మరియు రైల్వే కోడూరు నందు ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేయడం జరిగినది. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా 35000 కేసులు పరిష్కరించబడినవి. రూ. 9,50,00,000లు కక్షిదారులకు చెల్లించడం జరిగినది. ఓ ఎస్ నెంబర్ 94/2015 కేసు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్ట్ నందు రాజి కావడం జరిగినది. రూ.43, 00,000 మొత్తమునకు ఇరు పార్టీలు రాజీ కావడం జరిగినది. గౌరవ ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు నందు ఉన్న ఓఎస్ నెంబర్ 49/ 2023 కేసు నందు రూ.1,37,,00,000 మొత్తమునకు వాది అయిన ఎస్ శ్రీకాంత్ రెడ్డి ప్రతివాది అయిన ఎన్ భరద్వాజ్ రెడ్డి మొదలగురు వారు రాజీ కాబడినారు. నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు నందు ఉన్న ఈపీ నెంబర్ 45/ 2025 మరియు ఓఎస్ నెంబర్ 26/2017 కేసు నం దు రూ. 43,00,000 మొత్తమునకు వాది అయిన కే.లక్ష్మీదేవి ప్రతివాది అయిన రాజశేఖర్ మొదలగురు వారు రాజీ కాబడినారు. గౌరవ నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు నందు ఉన్న ఈపీ నెంబర్ 45/2025 ఓఎస్ నెంబర్ 26/2017 కేసు నందు రూ. 43,00,000/-/- మొత్తమునకు వాది అయిన కే.లక్ష్మీదేవి ప్రతివాది అయిన రాజశేఖర్ మొదలగురు వారు రాజీ కాబడినారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఉన్న ఓ ఎస్ నెంబర్ 3/2021 కేసు నందు రూ.40,00,000/-/- మొత్తమునకు వాది అయిన కే వెంకట చలపతి ప్రతివాది అయిన సుధాకర్ మొదలగురు వారు రాజీ కాబడినారు. గౌరవ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు నందు ఉన్న ఎంఈఓపి కేస్ నెంబర్ 335 ఆఫ్ 2024 కేసు నందు రూ.14,00,000 మొత్తమునకు వాది అయిన ఈశ్వరమ్మ ప్రతివాది అయిన మునిరాజు మొదలగురు వారు రాజీ కాబడినారు. గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప నందు నందు ఉన్న ప్రీ లిటిగేషన్ కేసు నంబర్ 114 ఆఫ్ 2025 నందు తల్లిదండ్రులకు కొడుకు అయినా ఎం అజయ్ కుమార్ 5000 తండ్రికి 2500 తల్లికి, మరొక కొడుకు అయిన చంద్రశేఖర్ 2000 తండ్రికి 1500 తల్లికి మెయింటెనెన్స్ ఇవ్వడం జరిగినది. జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు మరియు లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకోవడం జరిగినది. జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందులకు గాను న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, వైద్య అధికారులకు, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, పత్రికా సిబ్బందికి, రవాణాశాఖ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ అధికారులకు, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అందరికీ గౌరవ డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కృతజ్ఞతలు తెలియజేశారు.